# ప్రజాపక్షం
# జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 09 మార్చి, 2026 | పేజీలు :06


## విద్యతోనే విద్యార్థుల భవిష్యత్తు




వివరాలు మెయిన్‌లో...

## 14 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ
# హెచ్‌పివి టీకాను వేయించుకోవాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**14 నుండి 15 సంవత్సరాల లోపు ఉన్న బాలికలు తప్పనిసరిగా ఈ టీకాను తీసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. హెచ్ పివి టీకా గర్భాశయ ముఖ ద్వారా కాన్సర్ బారి నుండి కాపాడుతుందని ఆయన తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్‌పీవీ (HPV) టీకా కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భాశయ క్యాన్సర్‌ను నివారించడంలో హెచ్‌పీవీ టీకా ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. 14 నుండి 15 సంవత్సరాలలోపు ఉన్న బాలికలు తప్పనిసరిగా ఈ టీకాను తీసుకోవాలని ఆయన సూచించారు. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నియంత్రణలో ఈ వ్యాక్సిన్ ప్రభావవంతంగా పని చేస్తుందని పేర్కొన్నారు. బాలికల ఆరోగ్యం కోసం తల్లిదండ్రులు అవగాహన పెంచుకొని టీకా వేయించేందుకు ముందుకు రావాలని ఆయన కోరారు. జిల్లాలో 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల మొత్తం 2425 మంది బాలికలను గుర్తించినట్లు తెలిపారు. వీరందరికీ హెచ్‌పీవీ టీకా అందించే కార్యక్రమాన్ని ఆరోగ్య శాఖ చేపట్టిందని పేర్కొన్నారు.
జిల్లా

కేంద్రం లోని ప్రధాన ఆసుపత్రితో పాటు మహాదేవ పూర్, చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో టీకా వేస్తారని సంక్షేమ శాఖల అధికారులు, విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించి వాక్సిన్ వేయించాలని సూచించారు. పిజిషియన్, పిడియాట్రిషన్, అనేస్థీషియా పర్యవేక్షణలో ఆర్యోగ్యం పరీక్షించి తదుపరి వాక్సిన్ ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, మున్సిపల్ ఛైర్మన్ బుర్రా కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, జిల్లా వైద్యాధికారి డా॥ మధుసూదన్, ఉప వైద్యాధికారి డా॥ శ్రీదేవి, డా॥ ఉమాదేవి, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాణీ రుద్రమ వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్న
# మహిళా ఉద్యోగినులు



టిఎన్‌జిఒ యూనియ న్ అధ్యక్షులు జెఎసిచెర్మన్ ఆకుల రాజేందర్ ఆధ్వర్య ంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అలం కార్ జంక్షన్ లోని టిఎన్‌జిఒ భవన్లో అత్యంత ఘనంగా జరిగాయి.
ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరై ఆటపాటలతో సాంస్కృతిక కార్యక లాపాలతో సందడి చేశారు.

వివరాలు మెయిన్‌లో...

# మెరుగైన వైద్యం అందించాలి: కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ:** ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. ఆదివారం స్టేషన్‌ఘనపూర్‌లో కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా విస్తృతంగా పర్యటించి పలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ని సందర్శించి ఆసుపత్రి పరిసరాలు, మందులను, టాయిలెట్స్, వార్డ్ నిర్వహణ, ఇలా ప్రతీ అంశాలని కలెక్టర్ పరిశీలించడం జరిగింది. తగిన వైద్యం అందుతుందా, సమయానికి డాక్టర్స్ అందుబాటులో ఉంటున్నారా అని రోగులను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న 100 పడకల ఆసుపత్రిని పరిశీలించి త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కార్యాలయం సందర్శించి పరిసరాల పరిశుభ్రత మీద కలెక్టర్‌కి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, ఆర్అండ్‌బ అధికారులు, స్టేషన్‌ఘనపూర్ మున్సిపల్ కమిషనర్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంక్షేమానికి
# పెద్దపీట వేసిన ప్రభుత్వం



సిద్దిపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** మహిళల సంక్షేమమే ధ్యేయంగా..మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం సిఎం రేవంత్‌రెడ్డి పాటుపడుతున్నారని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. ఆదివారం సిద్దిపేట మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళ పారుశుద్య కార్మికులను పట్టణ అధ్యక్షుడు చీరలు పంపిణీ చేసి,శాలువాతో సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కోక్కటి నేరవేర్చుతున్నారన్నారు. ఎన్నికల్లో ప్రజలను హామీనిచ్చిన ఆరుగ్యారంటీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆరుగ్యారంటీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల విద్యుత్, 500 రూపాయలకే సబ్సిడి గ్యాస్ సిలిండర్, కోట్లాదిరూపాయల వడ్డిలేని రుణాలు అందిస్తున్నట్లు తెలిపారు. దేశంలో మహిళలు,పురుషులతో సమానంగా రాణిస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా మహిళలకు పథకాలు అందచేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డిని మరో 10 సంవత్సరాలు ఆశీర్వదించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు చూసి ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్యాదరి మధు, గయాసోద్దీన్, అర్షద్ హుస్సేన్, అజ్మత్, విజయ్ డానియల్, మున్నా, సంతోష్, ముదర్సర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉద్యోగులకు సన్మానం..

**ప్రజాపక్షం/నర్సింహులపేట:**అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని తహశీల్దారు,పోలీసు స్టేషన్‌లలో విధులు నిర్వహిస్తున్న మహిళా ఉద్యోగులను అదివారం సన్మానించారు.తహశీల్దారు ఆఫీసులో తహశీల్దారు రమేష్‌బాబు మహిళా ఉద్యోగులైనా రాధిక, సుమలత, ప్రగతి,వసంత,సుగుణలను సన్మానించారు .అలాగే పోలీసు స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు మమత,ఉషశ్రీలను ఎస్సై మాలోతు సురేష్ సన్మానించి మిఠాయిలు పంచారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మహిళా లేనిదే మనుగడలేదన్నారు .కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు సుధకార్‌నాయక్ ,సీనియర్ అసిస్టెంట్ యాకుబ్ పాషా,జూనియర్ అసిస్టెంట్ రమేష్,హెడ్ కానిస్టేబుల్ వెంకన్న, కానిస్టేబుళ్లు రమేష్, చంద్రయ్య,మహేష్,అజిత్,హోంగార్డు నయీమ్‌పాషా ఉన్నారు.

## అవకాశం ఇస్తే అద్భుతాలు సృష్టించే శక్తి స్త్రీలకి ఉంది

**ప్రజాపక్షం/భూపాలపల్లి:**అవకాశం ఇస్తే అద్భుతాలు సృష్టించే మహాశక్తి స్త్రీకి ఉందని,ఆమె సాధికారతే సమానత్వపు సమాజానికి నిజమైన దారి అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు అన్నారు. ఆదివారంజిల్లా గ్రంథాలయ సంస్థ జయశంకర్ భూపాలపల్లి నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు మాట్లాడుతూ, అవకాశం ఇస్తే అద్భుతాలు సృష్టించే మహాశక్తి స్త్రీకి ఉందని,ఆమె సాధికారతే సమానత్వపు సమాజానికి నిజమైన దారి అని అన్నారు. ఈ సందర్భంగా స్త్రీ మూర్తుల అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గ్రంథాలయ మహిళ సిబ్బందినీ గ్రంథాలయానికి వచ్చి చదువుకునే మహిళా పాఠకులను సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తిరుపతి రెడ్డి, లైబ్రేరియన్ రాణి పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం

**ప్రజాపక్షం/మహాదేవపూర్;**మండలకేంద్రంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో ఆదివారం మమిళా దినోత్సవాన్ని సర్పంచ్ హసీనా బానో అక్బర్ ఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప సర్పంచ్ శ్రీజ,కార్యదర్శి తో పాటు సఫాయి కార్మికులను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ నేడు మహిళా దినోత్సం జరుపుకోవడం గర్వకారణం అన్నారు.సమాజంలోమహిళలు పురుషులతో సమానంగా సేవలందిస్తున్నారని మహిళలు కుటుంబ బ్యాతలతో పాటు అనేక రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు.మహిళలు వివిధ పాత్రలు పోషిస్తూ విద్య,వైద్యం,విజ్ఞానం,క్రీడలు,రాజకియాలు లాంటి రంగాల్లో గొప్ప విజయాలు సాధిస్తున్నారని అన్నారు.ఈ సందర్భంగా నాయకులు సర్పంచ్ హసీనా బానోకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేసారు.వార్డు సభ్యులు అస్రార్ ఖురేషి,మహ్మద్ బిన్ అలి,చంద్రశేఖర్,గడ్డం స్వామి,హరీష్,నయ్యూమొద్దీన్,అడప రాజమౌళి,పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి ప్రభుత్వం కృషి

### టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి



**ప్రజాపక్షం/తొర్రూరు :** మహిళల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. డివిజన్ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్, వికాస్ హైస్కూల్‌లో ఆదివారం మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఝాన్సీరెడ్డి మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ఆయా పాఠశాలల కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, తాళ్లపెల్లి రమేశ్‌గౌడ్‌ల అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళలే లక్ష్యంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమన్నారు. అధికారం చేపట్టిన రెండు రోజులకే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 200యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకే గ్యాస్ సిలిండర్, మహిళల పేరిట ఇందిరమ్మ ఇండ్లు, రూ.పదిలక్షల వరకు ఆరోగ్యశ్రీ తదితర హామీలు ప్రభుత్వం నెరవేర్చిందని అన్నారు. అనంతరం పాఠశాలల డైరెక్టర్లు ఝాన్సీరెడ్డిని సన్మానించారు. తొర్రూరు మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, వార్డు కౌన్సిలర్ ముద్దసాని సురేశ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంజి విజయపాల్‌రెడ్డి, ఆయా పాఠశాలల డైరెక్టర్లు రేగూరి వెంకన్న, కె.వి.రెడ్డి, సంపత్, పాఠశాలల ప్రిన్సిపాల్స్ నాగేశ్వర్, నాగరాజు, వేణుమాధవ్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ములుగు మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయం

**ప్రజాపక్షం/ములుగు:**ప్రజాపాలన..ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ములుగు మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డు స్థానిక కౌన్సిలర్ బైకని సునీత ఓదెలు(బుల్లెట్) లతో కలిసి మున్సిపల్ చైర్మన్ చింతనిప్పుల చంద్రకళ బిక్షపతి ఏడవ వార్డు కలియ తిరుగుతూ స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటు వారి అభివృద్ధి గురించి చర్చిస్తూ ముందుగా వీధి రోడ్లకు ఇరువైపులా అడ్డం వస్తున్న చెట్ల కొమ్మలను జెసిబి సహాయంతో తొలగించి, మోరీలను సైడ్(కాల్వలు) మున్సిపల్ కార్మికులతో శుభ్రం చేయించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ చింత నిప్పుల చంద్రకళ బిక్షపతి మాట్లాడుతూ మున్సిపాలిటీలోని వార్డులే ముఖ్యమని, వార్డుల్లో జీవించే ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యమనే ఉద్దేశ్యంతో దోమలు, ఈగలు క్రిమి కీటకాలు వ్యాప్తి చెందకుండా దుర్వాసన రాకుండా ఉండేందుకు ముందుగా సైడ్ కాలువలు(మోరీలు) శుభ్రం చేపించామని, అలాగే వీధులలోని ప్రజల రాకపోకలకు ఇబ్బంది కల్గకంపడా దారిని మూసేస్తున్న కొమ్మలను తొలగించామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో ఏవైనా సమస్యలు ఉంటే స్థానిక కౌన్సిలర్ల సహాయంతో తమ దృష్టికి తీసుకొచ్చినట్లయితే పరిష్కారం దిశగా స్థానిక మంత్రి సీతక్క సహకారంతో ముందుకు సాగుతామన్నారు. మున్సిపాలిటీలోని ప్రజలందరూ ఒక కుటుంబ సభ్యుల వలే కలిసిమెలిసి సమస్యలు పరిష్కారం దిశగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమేష్, వైస్ చైర్మన్ ఆసియా రియాజ్ మీర్జా, కౌన్సిలర్లు పవుడాల ఓం ప్రకాష్, బైకని అనూష సాగర్, రేసోజు పద్మా వేణుగోపాల్, గంద్రకోట వాణి కుమార్, మున్సిపాలిటీ సిబ్బంది , శానిటేషన్ సిబ్బంది స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవ వేడుకలలో పాల్గొన్న టిపిసిసి సభ్యులు



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళా కాంగ్రెస్ జిల్లా కమిటి అధ్యక్షురాలు బడికె ఇందిర అధ్యక్షతన నిర్వహించిన మహిళ దినోత్సవ వేడుకలలో టీపీసీసీ సభ్యులు డా. లక్ష్మి నారాయణ నాయక్ హాజరవడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల ద్వారా మహిళలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. మహిళలు అన్ని రంగాలలో ముందుకు వచ్చి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకుని సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ జనరల్ సెక్రటరీ కావ్యశ్రీ రెడ్డి, శ్రీలతరెడ్డి, నాయకులు కళ్యాణి, కౌన్సిలర్లు అండాలు, సుమలత, నాయకులు మున్నీ బేగం ,శ్రీలత, మాలతి, భాగ్యలక్ష్మి , శోభ, మనమ్మ, భాగ్య, నవనీత, తదితరులు పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/భూపాలపల్లి :**యువత గంజా వంటి మాదక ద్రవ్యాలకు, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ అన్నారు. భూపాలపల్లి జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో నాలుగవ పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో జిల్లాలోని 13 పోలీస్ స్టేషన్ల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన యువకులకు వాలీబాల్, కబడ్డీ క్రీడా పోటీలు నిర్వహించారు. యువతలో ఐక్యత, క్రమశిక్షణ మరియు ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఐపీఎస్ మాట్లాడుతూ, యువత గంజా వంటి మాదక ద్రవ్యాలకు, ఇతర చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, క్రీడలపై ఆసక్తి చూపాలని సూచించారు. యువతకు ఏదైనా సమాచారం తెలిసినా భయపడకుండా పోలీసులకు తెలియజేయాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు కలగవని, పోలీసులు ఎల్లప్పుడూ యువతకు అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. యువత, పోలీసులు కలిసి పనిచేస్తే సమాజంలో శాంతి భద్రతలు మరింత బలపడతాయని అన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. వాలీబాల్ పోటీల్లో భూపాలపల్లి టీం ప్రథమ బహుమతి, మహాదేవపూర్ టీం ద్వితీయ బహుమతి గెలుచుకోగా, కబడ్డీ పోటీల్లో మహాముత్తారం టీం ప్రథమ బహుమతి, మహాదేవపూర్ టీం ద్వితీయ బహుమతి సాధించింది. విజేతలకు షీల్డ్‌లు, మెడల్స్‌తో పాటు నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, ఆర్ఐ పూర్ణచందర్ తదితర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్ పివి టీకా బాలికలకు భరోసా

**ప్రజాపక్షం/తొర్రూరు :** హెచ్‌పీవీ టీకాతో బాలికల ఆరోగ్యానికి భరోసా లభిస్తుందని తొర్రూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు అన్నారు. డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో స్థానిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు చెందిన 14, 15ఏళ్ల లోపు బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌ను ప్రారంభించారు. 18మంది బాలికలకు టీకాలు వేశారు. టీకా తీసుకున్న బాలికలకు వైద్యులు ముత్యాల గొలుసులు బహుకరించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యులను డాక్టర్ సుగుణాకర్‌రాజు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధీర్‌రెడ్డిలు శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుగుణాకర్ రాజు మాట్లాడుతూ క్యాన్సర్‌ను నివారించడమే లక్ష్యంగా తీసుకొచ్చిన ఈ హెచ్‌పీవీ టీకా ఖరీదు ప్రైవేట్‌లో భారీగానే ఉందని, వయస్సును బట్టి రెండు, మూడు డోసులుగా అందిస్తుండగా ఒక్క డోసు ధర సుమారు రూ.3వేలకు పైగా ఉండటంతో చాలామంది పేదలు స్వీకరించేందుకు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఇప్పుడు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుండటంతో ఉపశమనం లభించినట్లయిందన్నారు. యుక్త వయస్సు బాలికల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌ను ఆదిలోనే కట్టడి చేసేందుకు ఈ టీకా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి నందనాదేవి, వైద్యులు ప్రియాంక, మీరాజ్, శంకర్, మానస, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బడే నాగజ్యోతి

**ప్రజాపక్షం/తాడ్వాయి:**ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన జాజిమొగ్గ వెంకటేష్ స్వరూపల కుమార్తె అయినా రమ్య వెడ్స్ నాగరాజు యాదవ్‌ల వివాహానికి బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ జడ్పి చైర్పర్సన్ బడే నాగజ్యోతి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల పార్టీ అధ్యక్షులు వేణు యాదవ్, జిల్లా నాయకులు జగదీష్, కల్వపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, బిఆర్ఎస్‌వి జిల్లా నాయకులు కొమరం సిద్దు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా పోలీసులకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీస్ సిబ్బందిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆవరణలో ఆదివారం ఎస్ఐ తాజుద్దీన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు మహిళా పోలీస్ ల సేవలను కొనియాడుతూ అభినందించారు ఈ సందర్భంగా ఎస్ఐ తాజుద్దీన్ మాట్లాడుతూ మహిళా పోలీస్ సిబ్బంది చట్టం శాంతి భద్రతలు పరిరక్షణలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు .పోలీస్ శాఖలో మహిళసేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొని మహిళా పోలీసులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో పోలీస్ ఎస్ఐ తాజుద్దీన్ పి ఎస్ ఐ ఆంజనేయులు ఎస్ఐ నాగరాజు పోదా ఎస్ఐ వీరయ్య హెడ్ కానిస్టేబుల్ నరోత్తం రెడ్డి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాకతీయ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు సన్మానం



**ప్రజాపక్షం/గోవిందరావుపేట:**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పసర గ్రామంలో కాకతీయ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు ఘనంగా సన్మానం చేశారు సమాజానికి సేవలందిస్తున్న టీచర్ తో పాటు గ్రామ పారిశుధ్య కార్మికులను ప్రత్యేకంగా సత్కరించారు ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు ముఖ్యంగా విద్యా రంగంలో సేవలందిస్తున్న ఉపాధ్యాయులు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కష్టపడుతున్న పారిశుధ్య కార్మికుల సేవలు అభినందనీయమని పేర్కొన్నారు వారి సేవలను గుర్తిస్తూ శాలువాలు కప్పి సన్మానించారు ఈ కార్యక్రమంలో కాకతీయ వాకర్స్ క్లబ్ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు స్థానికులు పాల్గొన్నారు మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు గౌరవం తెలపడం సంతోషకరమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.

# రాజ్యాంగ హక్కుల పరిరక్షణతోనే మహిళా సాధికారత సాధ్యం

**ప్రజాపక్షం / వరంగల్ :** రాజ్యాంగ హక్కుల పరిరక్షణతోనే మహిళా సాధికారత సాధ్యంమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వంగల రాగసుధ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజ్యాంగ హక్కులు మహిళా సాధికారత అనే అంశంపై ఎఐఎఫ్‌డిడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు మాలోతు ప్రత్యూష అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్ లో సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకునే అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళల సమాన హక్కులు, గౌరవం, స్వేచ్ఛ, సమానత్వం కోసం జరిగిన పోరాటాలను గుర్తు చేసే ముఖ్యమైన రోజు అని, భారత రాజ్యాంగం మహిళలకు సమాన హక్కులను హామీ ఇచ్చిందని, అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఆ హక్కులు పూర్తిగా అమలు కావడం లేదన్నది ఆందోళనకరమైన విషయమన్నారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 మహిళలకు సమానత్వ హక్కును, ఆర్టికల్ 15 లింగ వివక్షను నిషేధిస్తూ సమాన అవకాశాలను కల్పించాల్సిన బాధ్యతను ప్రభుత్వాలపై ఉంచిందని, అలాగే ఆర్టికల్ 16 ప్రభుత్వ ఉద్యోగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని పేర్కొంటుందని, ఆర్టికల్ 39, 42 వంటి విధానదర్శక సూత్రాలు మహిళలకు సమాన వేతనం, ప్రసూతి సంరక్షణ, గౌరవప్రదమైన పని పరిస్థితులను కల్పించాల్సిన బాధ్యతను రాష్ట్రాలపై ఉంచాయని అన్నారు. దేశంలో మహిళలపై హింస, అత్యాచారాలు, హత్యలు, వేధింపులు పెరుగుతున్నాయని ఉద్యోగాలు, విద్య, ఆరోగ్యం, భద్రత వంటి రంగాల్లో మహిళలు ఇంకా వెనుకబడి ఉన్నారన్నారు. గ్రామీణ మహిళలు, కార్మిక మహిళలు, రైతు మహిళలు, గిరిజన మహిళలు మరింత తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. జిల్లా కార్యదర్శి కనకం సంధ్య మాట్లాడుతూ మహిళా సాధికారత అంటే కేవలం సంక్షేమ పథకాల ప్రకటనలు కాదుని, మహిళలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులను పూర్తిగా అమలు చేయడం, భద్రతను కల్పించడం, సమాన వేతనం ఇవ్వడం, రాజకీయాల్లో సమాన ప్రతినిధిత్వం కల్పించడం, విద్యాఆర్థిక అవకాశాలను పెంచడం నిజమైన సాధికారత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలపై జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా సమాజం మొత్తం పోరాటం చేయాలని, మహిళల రాజ్యాంగ హక్కులను పరిరక్షించేందుకు, సమానత్వ సమాజ నిర్మాణం కోసం మహిళలు, యువత, ప్రజాసంఘాలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. మహిళా స్వేచ్ఛ, సమానత్వం, గౌరవం కోసం జరిగే పోరాటాలకు మేము పూర్తి మద్దతు తెలుపుతున్నాము అని, రాజ్యాంగ హక్కులు అమలైనప్పుడే నిజమైన మహిళా సాధికారత సాధ్యమవుతుందని మహిళల హక్కులు ప్రజాస్వామ్య రక్షణ! సమానత్వ సమాజం కోసం మహిళల ఐక్యత అవసరం అని అన్నారు.జిల్లా కార్యదర్శి కనకం సంధ్య, జిల్లా సహాయ కార్యదర్శి మార్త సుధ, జిల్లా కమిటీ సభ్యులు జెట్టి రేణుక, పెండ్యాల లలిత, ఈక యమున, ఎం.లలిత, పుల్లమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంతో.... గృహిణి కళ్ళల్లో ఆనందం



**ప్రజాపక్షం/కమలాపూర్:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా చేపట్టిన ఇల్లు నిర్మాణం చేసుకోని ఇంట్లో నివసిస్తుంటే ఆ గృహిణి కళ్ళల్లో ఎంతో సంతోషం కనిపిస్తుందని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. కమలాపూర్ మండలంలోని శంభునిపల్లి గ్రామానికి చెందిన మోడెం మాలిని శివ దంపతుల గృహ ప్రవేశానికి ముఖ్య అతిథిగా ప్రణవ్ హజరై రిబ్బన్ కట్ చేసి గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత పది సంవత్సరాల పాలనలో కేసీఆర్ ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా అందించలేదని, ప్రజాపాలనలో ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించాలనే ఉద్దేశ్యంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టి లబ్ధిదారులకు అందజేస్తున్నదని, కేవలం రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి పాలనలోనే సాధ్యమైందని అన్నారు. మొదటి దశలో ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుంటున్నారని, అదే విధంగా రెండో దశలో నిజమైన అర్హులను గుర్తించి అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపడతామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భీంపల్లి గ్రామ సర్పంచ్ వాసాల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ బొల్లం రాజిరెడ్డి, పోడేటి బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ నాయకులు, మండల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీ నెరవేరుస్తున్న సర్పంచ్

**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండలంలోని లక్ష్మీపురం గ్రామ సర్పంచ్ కౌడగాని రాజేష్ గ్రామ పంచాయతీ ఎన్నికల ముందు గ్రామంలో ఏ ఆడపిల్లకు వివాహమైన తన వంతుగా రూ. 5 వేల 16 రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తామని ఇచ్చిన మాట ప్రకారం గ్రామానికి చెందిన లడే సాంబయ్య లక్ష్మీల కుమార్తె లడే సుష్మ వివాహానికి అట్టి డబ్బులు అందజేశారు. సర్పంచ్ ఆర్థిక సహాయం అందించడం పట్ల లబ్ధిదారులు, గ్రామస్థులు సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కౌడగాని సాంబయ్య, వార్డు మెంబర్ గువ్వాడి సాంబయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మహిళ ప్రజా ప్రతినిధులకు సన్మానం



**ప్రజాపక్షం/నర్సంపేట :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్, మహిళా కౌన్సిలర్లకు వాకర్స్ ఇంటర్నేషనల్ గవర్నర్ డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ 303 గవర్నర్ ,నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పుల్లూరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్, మహిళ కౌన్సిలర్లు నూతన ఉత్సాహంతో మంచి పాలన అందించాలని, నర్సంపేట ప్రాంతంలో క్రీడలు అభివృద్ధికి, మిని స్టేడియంలో సౌకర్యాల ఏర్పాటుకు, స్టేడియం అభివృద్ధికి వాకర్స్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ పెండం శ్రీలక్ష్మి రామానంద్ మాట్లాడుతూ మా యొక్క మున్సిపల్ కార్యవర్గ ఆధ్వర్యంలో నర్సంపేట ప్రాంతంలో క్రీడల అభివృద్ధికి, మినీ స్టేడియంలో సౌకర్యాల ఏర్పాటుకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. నర్సంపేట వాకర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు హైమద్, ప్రధాన కార్యదర్శి ఆడెపు సదానందం , సహాయ కార్యదర్శి గండు రవి గౌడ్, సారంగపాణి, ప్రచార కార్యదర్శి అశోక్ , స్టేడియం ఇన్చార్జి కబడ్డీ కోచ్ యాట రవికుమార్ ముదిరాజ్ , స్టేడియం ఇన్‌చార్జి రెజ్లింగ్ కోచ్ సిరపురపు మహేష్ , వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# పంటపొలంలో గడ్డి మందు స్ప్రే..



**ప్రజాపక్షం/నర్సింహులపేట:** మండలంలోని దాసు తండాలో రైతు వరి పొలంలో గడ్డి మందు స్ప్రే చేయడంలో చేతికి అందివచ్చిన పంట పొలం పూర్తిగా దెబ్బతింది.రైతు కౌసల్య తెలిపిన వివరాల ప్రకారం తమ అత్తమామలకు చేందిన 20గుంటల వ్యవసాయ భూమిని కౌలుకు మరో రైతుకు ఇచ్చి సాగు చేస్తున్నారు.గతంలో తమ కుటుంబానికి తమ మరిది కుటుంబానికి గొడవలు జరుగుతున్నాయని ఈ క్రమంలో అత్తమామలకు చెందిన 5తులాల బంగారం,కేజీ వెండిని తన మరిది శంకర్ అతని భార్య కౌసల్య తీసుకుని వెళ్లారు.ఈ వస్తువులపై పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయితీ పెట్టిన పట్టించుకోలేదని దీంతో కొంత మంది సూచనల మేరకు పొత్తుల ఉన్న 20గుంటల వ్యవసాయ భూమిని సాగు చేసుకుంటున్న క్రమంలో తన మరిది భార్య కౌసల్య తన కుమారుడు నరేందర్‌తో కలసి ఈనెల 6న తండాలో ఫంక్షన్‌కు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఎవరు లేని సమయంలో పొలంలో పంపుతో గడ్డి మందు పిచికారీ చేసి వెళ్లిపోయారు.తండాకు చెందిన వ్యక్తులు విషయం చెప్పడంతో కుటుంబ సభ్యులతో కలసి అదివారం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.గడ్డి మందు పిచికారీ చేయడం వల్ల తమ వరి పంటపొలం పూర్తిగా మాడిపోయిందని తమకు న్యాయం చేయాలని రైతు కోరారు.

# సంఘటిత పోరాటాలతోనే మహిళల హక్కులకు రక్షణ: ఐద్వా

**ప్రజాపక్షం/జనగామ:** రైతు సంఘం, ఎస్ఎఫ్ఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ జిల్లా సదస్సు ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగింది.ఈ సదస్సుకు ఐద్వా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర



సహాయ కార్యదర్శి కేన్ ఆశలత పాల్గొని మాట్లాడుతూ దేశ జనాభాలో 48శాతంగా ఉన్న మహిళల విద్య, ఆరోగ్యం, ఆర్థిక అభివృద్ధి, భద్రత తదితర అంశాలు పరిశీలిస్తే మహిళా వివక్ష స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఎటువంటి జీతభత్యాలు లేని మహిళలు పురుషుల కంటే పదిరెట్లు ఎక్కువ పనిచేస్తున్నారని, సమాన పనికి సమానం వేతనం, సమాన హక్కులు, పని ప్రదేశాలలో రక్షణ, సెలవులు, ఉచిత న్యాయ సహాయం, పనిభద్రత లేకుండా నాలుగు లేబర్ కోడ్స్ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. మహిళా ప్రజాప్రతినిధుల నుంచి మొదలుపెడితే కింది అసంఘటిత రంగ కార్మికులకు ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ జ్యోతి,నాయకులు షబానా, లవకుమార్, అజయ్, లలిత, భవాని, కళ్యాణి, రమాదేవి, అనిత, అంజమ్మ, శ్రీలత, వరలక్ష్మి, కవిత, రేణుక, రజిత, పోషమ్మ, దీపారాణి, పాల్గొన్నారు.

# బాలసముద్రం యూనిట్‌ను వేస్ట్ టు ఎనర్జీ పార్క్‌గా తీర్చిదిద్దండి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** బాలసముద్రం యూనిట్‌ను వేస్ట్ టు ఎనర్జీ పార్క్‌గా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. ఆదివారం హన్మకొండ బాల సముద్రంలో బల్దియా నిర్వహిస్తున్న వర్మి, విండ్రో కంపోస్ట్, కోకో పిట్ యూనిట్, డిఆర్‌సిసి కేంద్రాలను హన్మకొండ జిల్లా కలెక్టర్, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్‌తో కలిసి ప్రత్యక్ష్యంగా పరిశీలించి సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వర్మీ కంపోస్టు ద్వారా తయారైన ఎరువు అమ్మకాలు జరపాలని, ఇందుకు సంబంధించిన ప్రొడక్ట్(ఉత్పత్తిని) ఎక్కువగా మొత్తంలో తయారు చేయాలని కంపోస్ట్ ఎరువు అమ్మకాలను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని, విండ్రో కంపోస్ట్‌కు సంబంధించి 60 సంచుల ఎరువును హార్టికల్చర్ వారికి అందజేసి విక్రయించాలని సూచించడం జరిగిందని, ప్రజలు ఎరువును కొనుగోలు చేయడానికి వీలుగా నగరంలోని పార్క్‌లలో ఇట్టి కంపోస్ట్ ఎరువును అందుబాటులో ఉండేలా చూడాలని, తయారుచేసిన ఎరువును సంచులలో నింపి హార్టికల్చర్ వారికి అందజేయాలని ఎరువుల అమ్మకాల ద్వారా వచ్చే ఆదాయాన్ని రిజిస్టర్‌లో నమోదు చేయాలని అన్నారు. డిఆర్‌సిసి కేంద్రాన్ని సందర్శించిన తరుణంలో కేంద్రానికి వచ్చిన డ్రై మెటీరియల్‌ను వేరు చేసి బ్యూటిఫికేషన్ సెంటర్‌లా శుభ్రంగా ఉండేలా చూడాలని నగరంలోని అన్ని డిఆర్‌సిసి కేంద్రాలు ఇదే తరహాలో నిర్వహించేలా చూడాలని అన్నారు. అనంతరం కోకో పిట్ యూనిట్‌కు చేరుకొని మాట్లాడుతూ గతంలో ఫంక్షన్‌లో లేని యూనిట్‌ను ప్రస్తుతం వినియోగంలోకి తీసుకురాడం జరిగిందని అంత్య ఉత్పన్నం అయినా కాయర్(కొబ్బరి బోండాల నుండి తీసిన పీచు)ను మార్కెట్‌లో అమ్మే విధంగా సహకరిస్తూ యూనిట్ నిర్వాహానికి బల్దియా పరంగా సంపూర్ణ సహకారం అందించాలని, కొబ్బరి బోండాల విక్రయదారులు వాడిన బొండాలను నేరుగా ఇక్కడే డంప్ అయ్యేలా చూడాలని బాలసముద్రం కేంద్రాన్ని వేస్ట్ టు ఎనర్జీ పార్క్‌గా తీర్చిదిద్దడంతో పాటు వీటిని సందర్శించే విధంగా తీర్చిదిద్దాలని మేయర్ అన్నారు. సిఎంహెచ్‌ఓ డాక్టర్ రాజారెడ్డి, సిహెచ్‌ఓ రమేష్, ఎంహెచ్‌ఓ డాక్టర్ రాజేష్, హెచ్‌ఓ లక్ష్మారెడ్డి, సానిటరీ సూపర్‌వైజర్లు నరేందర్, గోల్కొండ శ్రీను, వావ్ ప్రతినిధి పవన్, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ హంటర్ రోడ్డులో ఇంజనీర్స్ అండ్ వాల్యూవర్స్ ఆఫీస్ ప్రారంభం

**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ హంటర్ రోడ్డులో ఇంజనీర్స్ అండ్ వాల్యూవర్స్ కార్యాలయాన్ని నర్సంపేట ఎంఎల్‌ఏ దొంతి మాధవ రెడ్డి ప్రారంభించారు. నెక్కొండ మండలం దీక్షకుంట్ల గ్రామానికి చెందిన అనంతగిరి శివశంకర్ ఏర్పాటు చేసి ఈ కార్యాలయాన్ని ఎంఎల్‌ఏ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్‌రావు, నర్సంపేట కోర్టు ఏజిపి అడ్వకేట్ బండి శివకుమార్, యూత్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి వినోద్ లోక్‌నాయక్, నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్‌రెడ్డి, దీక్షకుంట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు సభ్యులు కొయ్యడ రాంబాబు, జమాండ్ల రంజిత్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యాలయం విజయవంతంగా అభివృద్ధి చెందాలని ఎంఎల్‌ఏ ఆకాంక్షించారు.

# చెత్త సేకరణపై నిర్లక్ష్యం వద్దు

**ప్రజాపక్షం/రాయపర్తి:** ప్రజలు తమ ఆరోగ్యం, గ్రామాల పరిశుభ్రతను దృష్టిలో ఉంచుకోని తడి, పొడి, హానికర వ్యర్థాలను వేరు చేయాలని మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ అన్నారు. ఆదివారం మండలంలోని కాట్రపల్లి, కొలనుపల్లి, కొత్తూరు గ్రామాలలో పర్యటించి, పారిశుధ్య నిర్వహణపై ప్రజలకు, మహిళా సంఘాలకు, గ్రామ పంచాయతీ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్దనే చెత్తనే వర్గీకరించడం అలవాటు చేసుకోవాలని సూచించారు. తడి చెత్త వంటగది వ్యర్థాలు, మిగిలిపోయిన ఆహారం, పండ్లు, కూరగాయల తొక్కలను ఆకుపచ్చ బుట్టలో వేయాలని, పొడి చెత్త, ప్లాస్టిక్ కవర్లు, సీసాలు, పేపర్లు, అట్టపెట్టెలను నీలం రంగు బుట్టలో వేయాలని అన్నారు. హానికర వ్యర్థాలైన వాడిన మాస్కులు, శానిటరీ నాప్‌కిన్లు, డైపర్లు, బ్లేడ్లు, బ్యాటరీలను వేరుగా ఉంచి పంచాయతీ ట్రాక్టర్‌కు అందించాలని సూచించారు. పరిశుభ్రమైన గ్రామం కోసం ఆరోగ్యవంతమైన సమాజం అనే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మురుగు కాలువల్లో చెత్త వేయకుండా, నేరుగా గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌కే అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాట్రపల్లి సర్పంచ్ రాపాక పద్మ బ్రహ్మచారి, కోలన్‌పల్లి సర్పంచ్ ఎల్లమ్మ, కొత్తూరు కందికట్ల సర్పంచ్ స్వప్న సంతోష్, ఉప సర్పంచ్‌లు మునిగాల శ్రీధర్, చిప్ప శ్రీనివాస్, గుండ్లపల్లి మధు, పంచాయతీ కార్యదర్శులు రాజేందర్, రాజేష్, ఆస్మా, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు

# 14 ఏళ్ల బాలికలకు హెచ్ పివి వ్యాక్సిన్ తప్పనిసరి

**ప్రజాపక్షం/హనుమకొండ :** గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణ కోసం 14 సంవత్సరాలు పూర్తి చేసి 15 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా ఇప్పించాలని నగర మేయర్ గుండు సుధారాణి సూచించారు.ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, హనుమకొండలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆదివారం నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందజేసి, వ్యాక్సినేషన్ ధృవపత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం అభినందనీయమన్నారు. మహిళల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో సుమారు నాలుగు వేల రూపాయల వరకు ఖర్చు అయ్యే ఈ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం పేద కుటుంబాల బాలికలకు ఉచితంగా అందించడం ఎంతో శ్లాఘనీయమన్నారు. తల్లుల కమిటీలు, మెప్మా సిబ్బంది, డ్వాక్రా సంఘాలు, కార్పొరేషన్ సిబ్బంది గర్భాశయ క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రస్తుతం మహిళల్లో బ్రెస్ట్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయని, ఈ వ్యాక్సిన్ ద్వారా సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించవచ్చని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ, ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సర్వైకల్ క్యాన్సర్ నివారణకు ఈ హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను 14 సంవత్సరాలు పూర్తి చేసి 15 సంవత్సరాల లోపు ఉన్న బాలికలకు ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. తల్లిదండ్రులు అవగాహనతో ముందుకు వచ్చి తమ పిల్లలకు వ్యాక్సిన్ ఇప్పించడం అభినందనీయమన్నారు. వ్యాక్సిన్ ఇవ్వడానికి ముందు తల్లిదండ్రుల అనుమతి పత్రాన్ని కూడా తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, హనుమకొండ మరియు పరకాల సామాజిక ఆరోగ్య కేంద్రంలో వ్యాక్సిన్ అందుబాటులో ఉందని, దశలవారీగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు కూడా విస్తరించనున్నట్లు చెప్పారు. 2006 నుంచే ఈ వ్యాక్సిన్ ప్రైవేట్ రంగంలో అందుబాటులో ఉందని, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.డీఎంహెచ్ఓ డాక్టర్ ఎ. అప్పయ్య మాట్లాడుతూ జిల్లాలో 7,000 మందికి పైగా బాలికలను గుర్తించినట్లు తెలిపారు. ఎలాంటి అపోహలకు లోనవకుండా ప్రతి ఒక్కరూ ఈ వ్యాక్సిన్ తీసుకోవాలని సూచించారు.మొదటి రోజు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, హనుమకొండలో 17 మంది బాలికలకు, పరకాలలో 12 మంది బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ అందించారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ డాక్టర్ ఎ. అప్పయ్య, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరీష్ చంద్రారెడ్డి, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఆర్ఎంఓ డాక్టర్ మంజుల, డీటీసీఓ డాక్టర్ హిమబిందు, ఇంచార్జ్ డీఐఓ డాక్టర్ జ్ఞానేశ్వర్, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ ప్రభుదాస్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మానస రెడ్డి, డాక్టర్ అనిల్, డాక్టర్ గీత, డెమో వి. అశోక్ రెడ్డి, హెచ్ఈఓ చంద్రశేఖర్, జీఎంహెచ్, పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యక్తిపై కేసు నమోదు



**ప్రజాపక్షం/వేలేరు** :వేలేరు మండలంలోని పీచర గ్రామానికి చెందిన గొల్లెన రాజయ్య తండ్రి బాలయ్య పీచర గ్రామపంచాయితీ కార్యదర్శి సంతకం ఫోర్జరీపై కేసు నమోదు చేసినట్టు ఎస్సై ఎ సురేష్ ఆదివారం తెలి పారు. ఎస్సై సురేష్ వివరాల ప్రకారం పీచర గ్రామానికి చెందిన గొల్లెన రాజయ్య,తండ్రి బాలయ్య గ్రామశివారులో ఫౌల్ట్రీ ఫామ్ నిర్మాణం చేయుక్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శి కె రాజిరెడ్డి కి అనుమానం వచ్చి ఫౌల్ట్రీ హామ్ నిర్మాణానికి సంబంధించిన అనుమతి పత్రాలు పట్టుకరమ్మని 26/02/2026 రోజున తెలుపగా నాకు గ్రామపంచాయితీ అనుమతి పత్రాలు ఉన్నాయని పత్రాలు చూపించగా గ్రామపంచాయితీకి కార్యాలయ ముద్ర,కార్యదర్శి ముద్రతోపాటుగా సంతకం చేసిన పత్రాలను చూపించగా వాటిని పరిశీలించి చూడగా సంబందిత పత్రాలు నకిలీవని అలాగే సంతకం కూడా ఫోర్జరీ అని తెలడమే కాకుండా రాజయ్య ఓబ్యాంక్‌లో లోన్ తీసుకున్నట్టుగా ఉండడం గమనించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు దార్యాప్తు చేసి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై సురేష్ తెలిపారు.

## జయశ్రీ పార్థివ దేహానికి నివాళులు



**ప్రజాపక్షం/హనుమకొండటౌన్:**హనుమకొండలో గల తమ బంధువులు మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి ఉషాదయాకర్ అక్క కూతురు చెన్నమనేని జయశ్రీ అకాల మరణ వార్త తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ సతీమణి శోభమ్మ, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ రావు తల్లి హనుమకొండ లోని జయశ్రీ నివాసానికి వచ్చి ఆమే బౌతిక దేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ముల్కనూర్ మహిళా సహకార డెయిరీలో కొత్త ఉత్పత్తులు




**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** తెలంగాణ ప్రజల ప్రియమైన ఉస్మానియా బిస్కెట్ , రస్క్‌ను ముల్కనూర్ మహిళా సహకార డెయిరీ విడుదల చేసింది.మహిళా సాధికారత స్ఫూర్తితో, ముల్కనూర్ మహిళల సహకార డెయిరీ తన ప్రీమియం ఉస్మానియా బిస్కెట్ రస్క్ బిస్కెట్‌లను విడుదల చేసింది. ఆదివారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు శ్రీకారం చుడుతూ ఈ ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకువచ్చింది.గ్రామీణ వ్యవసాయ, డైరీ వ్యాపారాన్ని ముందుకు నడిపిస్తున్న మహిళల ఆధ్వర్యంలోని సహకార సంస్థగా, ముల్కనూర్ డెయిరీ వినియోగదారులు ఉస్మానియా బిస్కెట్ కరకరలాడే బంగారు రంగు రస్క్‌ను రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికి తీసుకువస్తోంది. టీ టైం అల్పాహారానికి పండుగ సందర్భాల్లో ఆస్వాదించడానికి ఈ ఉత్పత్తులు ఎంతో అనువుగా ఉంటాయని, ఇవి మా మహిళా డైరీ ప్రతిభను, పట్టుదలను ప్రతిబింబిస్తాయని నిర్వాహకులు తెలిపారు.ముల్కనూర్ మహిళల సహకార డెయిరీ జనరల్ మేనేజర్ మార్పటి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని, తెలంగాణలో డెయిరీ, ఆహార రంగాన్ని ముందుకు నడిపిస్తున్న అద్భుతమైన మహిళలకు గౌరవంగా ఈ ఉత్పత్తులను ముందుగానే విడుదల చేశామని, ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉండే ధరలో ఈ బిస్కెట్లు అందిస్తున్నాం" అని తెలిపారు

## మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/ ఎల్కతుర్తి :** హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని గోపాలపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచి కర్రే లక్ష్మి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రాంతంలోని మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని ఆమె పేర్కొన్నారు. కుటుంబం నుండి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో మహిళలు ముందుండి కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని అన్నారు.మహిళలు విద్య, ఉద్యోగం, రాజకీయాలు, వ్యాపారం వంటి అనేక రంగాలలో తమ ప్రతిభను చాటుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని ఆమె తెలిపారు. మహిళల అభివృద్ధి లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదని పేర్కొన్నారు.మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి ప్రతి రంగంలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మహిళల గౌరవం, భద్రత, అభివృద్ధి కోసం సమాజం మొత్తం కలసికట్టుగా పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి మహిళ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరుకుంటూ మరొకసారి మహిళలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళలు అబలలు కాదు.. ఆదిపరాశక్తులు

**ప్రజాపక్షం/వేలేరు** :మహిళలు అంటే అబలలు కాదు ఆది పరాశక్తులు అని పీచర గ్రామ సర్పంచ్ మరిజె అనిత నర్సింగారావు అన్నారు. ఆదివారం వేలేరు మండలంలోని పలు గ్రామాలలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించగా పీచర గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ మరిజె అనిత నర్సింగారావు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సిబ్బందిని, అంగన్వాడీ సిబ్బంది కి, ఆశా కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి షాలువాలతో సన్మానం చేసి, కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం డీజే పాటలతో ఆనందోత్సాహాలతో నృత్యాలు చేశారు.ఈసందర్భంగా సర్పంచ్ అనిత మాట్లాడుతూ దేశ ప్రథమ పౌరురాలు ముర్ము, మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, పీవీ సింధు తదితరులే కాకుండా మన మండల అధికారులు సైతం మహిళలే అని కొనియాడుతూ వారిని ఆదర్శంగా తీసుకొని కార్యక్రమంలో బాలబాలికలు, మహిళలు ఉన్నత స్థాయిలో ఉండాలని కోరారు కార్యక్రమంలో సర్పంచ్ అనిత నర్సింగారావు, ఉపసర్పంచ్ గుడికందుల ప్రశాంత్, గ్రామ పంచాయితీ కార్యదర్శి కె రాజిరెడ్డి,అంగన్ వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది, జీపీ సిబ్బంది వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా ఎస్ఎల్ సి

**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** హనుమకొండ జిల్లా కేంద్రంలోని నక్కలగుట్టలో ఉన్న నారాయణ విద్యాలయంలో ఘనంగా ఎస్ఎల్ సి కార్యక్రమం జిరిగినట్లు ప్రిన్సిపల్ వి అలేఖ్య తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా వరంగల్ జోనల్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రిజ్వానాఇమ్రాన్ మాట్లాడుతూ విద్యార్థులు తమ నేతృత్వంలో సమావేశం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యర్థులు తమ పురోగతి పాఠశాలలో నేర్చుకున్న అంశాలను తల్లిదండ్రులకు వివరించే అవకాశం కలుగుతుందన్నారు.మాట్లాడే నైపుణ్యాలు, ఆత్మ విశ్వాసం పెంపోదించేందుకు మంచి అవకాశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌డి సంగీత, డిజిఎం రిజ్వానా ఇమ్రాన్, ప్రిన్సిపల్ వి అలేఖ్య,అకాడమిక్ డిన్ రాజశేఖర్,ఏఓ ఆదిల్, కో ఆర్డినేటర్స్ సాయి కృష్ణ, శ్యామల, శిరీష, వైస్ ప్రిన్సిపాల్స్ అనూష, కరుణశ్రీ, ఉపధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గున్నారు.

## రెడ్ క్రాస్ సభ్యురాలు జయశ్రీ మృతికి సంతాపం

ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా పాలక మండలి సభ్యురాలు చెన్నమనేని జయశ్రీ శనివారం సాయంత్రం గుండెపోటుతో అకస్మాత్తుగా కన్నుమూశారు. ఆమె మరణం పట్ల రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా పాలక మండలి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.సమాజ సేవా కార్యక్రమాలలో ఆమె చురుకుగా పాల్గొని రెడ్ క్రాస్ కార్యక్రమాల అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. ఆమె సేవలను ఈ సందర్భంగా సభ్యులు స్మరించుకున్నారు. జయశ్రీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని రెడ్ క్రాస్ సొసైటీ హనుమకొండ జిల్లా పాలక మండలి, సిబ్బంది తెలియజేసింది.

# నీరుకుళ్లలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/ఆత్మకూరు :** నీరుకుళ్ళ రైతు వేదికలో ఆదివారం సర్పంచ్ తడుక నీరజ గౌడ్ అధ్యక్షతన పూలే దంపతుల విగ్రహావిష్కరణ కమిటీ ఆద్వర్యంలో అంతర్జాతీయ శ్రామిక మహిళ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ స్త్రీలు ఉన్నత చదువులు చదివి రాజకీయాల్లోకి వచ్చి ఎవరి గ్రామాలలో వారు ఆయా గ్రామాల అభివృద్ధి కి పాల్పడినట్లవుతే స్త్రీలు ఆర్థిక, సామాజిక పరిస్థితులు మెరుగుపడుతాయి అదే విధంగా ప్రతీ తల్లి తన పిల్లల పెంపకం విషయంలో స్త్రీ పురుషుల మధ్య వ్యత్యాసం లేకుండా పెంచినపుడే సమానత్వం ఏర్పడుతుంది మరియు స్త్రీల పట్ల గౌరవం పెరుగుతుంది. ఈ సందర్భంగా గ్రామ సి.ఏ సూరం రాధ మాట్లాడుతూ స్త్రీల పట్ల వివక్ష పోవాలంటే ముందుగా బాల్య వివాహాలు జరగకుండా బాలికలకు 21సంవత్సరాలు నిండిన తర్వాతనే వివాహం చేయాలని పిలుపునిచ్చారు. మండల మహిళ సంఘాల కోశాధికారి అక్కల రుద్రమ మాట్లాడుతూ స్త్రీల పట్ల అణచివేత, చిన్న చూపు పోవాలి అంటే స్త్రీలందరూ చదువుకొని రాజ్యాంగంలో స్త్రీలకు కల్పించబడిన హక్కులను తెలుసుకోవడం వలన వారు అభ్యున్నతి చెందుతారని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సోషల్ సైంటిస్ట్ మేడ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ సమాజం అభివృద్ధి చెం దాలంటే స్త్రీలు సామాజికంగా చైతన్యం కావాలని, స్త్రీ లను చదివిస్తే వారు రేపు కొలువులు సాధిస్తే వారి కాళ్ల పై వారు నిలబడి సమాజానికి మంచి వారసులను అం దించి భారతదేశ అభ్యున్నతి కి పాటు పడతారని, గ్రా మ అభివృద్ధి కమిటీలో మహిళల భాగస్వామ్యం ఉండాలని, గ్రామంలో లైంగిక వేధింపుల నివారణకు మహి ళా సంఘాల ఆధ్వర్యాన ఒక కమిటీ వేయాలని అప్పుడే స్త్రీలు రాజకీయ రంగాల్లో చురుకుగా పాల్గొనడం జరుగుతుందని చెప్పాడు, మరొక అతిథి జానియర్ కళాశాల అధ్యాపకులు అర్శం జనార్ధన్ మాట్లాడుతూ స్త్రీలందరూ చదువుకోవడానికి కారణం సావిత్రి బాయి పూలే అని , అందరూ ఆ మహానీయుల చరిత్ర తెలుసుకోవాలని వారి జయంతి ఉత్సవాల్లో ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బలరాం, ఎన్నపురెడ్డి నాగరాజు, డీలర్ అర్శం రాజమౌళి, అర్శం రవిందర్, అర్శం కిరణ్, వీవో అధ్యక్షులు, మహిళా సంఘాల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ నగరంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయూబ్ మహమ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు మహమ్మద్ అయూబ్ మహిళలతో కలిసి కేక్ కట్ చేసి, మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి తమ ప్రతిభను చాటుకుంటున్నారని అన్నారు. మహిళల సాధికారతకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జన్ను ప్రమీల, జన్ను జయ, జన్ను ప్రభ, గోడిశెల వినోద, ఇమ్మడి సరోజ, మాధాసి పద్మ, తదితర మహిళ నాయకులు పాల్గొన్నారు.



**వరంగల్ క్రైమ్ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా హన్మకొండ పోలీస్ స్టేషన్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. హన్మకొండ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెకర్ మచ్చ శివకుమార్ ఆధ్వర్యంలో మహిళా పోలీసులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



**నడికూడ :** హనుమకొండ జిల్లా నడికూడ మండలం కంఠాత్మకూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొంగంటి తిరుపతి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పంచాయతీ సెక్రటరీ భార్గవి, ఒకటో వార్డ్ మెంబర్ బుస్స భాగ్య,ఆరోవ వార్డ్ మెంబర్ కుమ్మరి మౌనిక,ఎనిమిదోవ వార్డ్ మెంబర్ ఆకుల వనిత, వి.ఓలు, ఆశవర్కర్లు, అంగన్వాడీ టీచర్స్, గ్రామ పంచాయతీ కార్మికులకు సర్పంచ్ కోంగంటి తిరుపతి శాలువాలతో ఘనంగా సత్కరించి గ్రామ మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కంఠాత్మకూర్ కుమారస్వామి,వార్డుమెంబర్లు,కారోబార్ రమేష్,ఫీల్డ్ అసిస్టెంట్ రాజు,తదితరులు పాల్గొన్నారు.



**హనుమకొండ టౌన్ :** ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం హనుమకొండ జిల్లాలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిఓడబ్ల్యు రాష్ట్ర అధ్యక్షురాలు సామ చిన్న పూలక్క హాజరై మాట్లాడుతూ స్త్రీల కొరకై మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం జరుగుతున్నదని, స్త్రీల హక్కుల కోసం పోరాడి స్త్రీల హక్కులను కాపాడుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యు రాష్ట్ర కార్యదర్శి బానోత్ మంగ, ములుగు జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి స్వరూప, సిపిఐ ఎంఎల్ ప్రజా ప్రతిఘటన రాష్ట్ర కార్యదర్శి సామ మోహన్ రెడ్డి, పి వైఎల్ రాష్ట్ర కన్వీనర్ పావురాల బిక్షపతి, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ సుధాకర్, హనుమకొండ జిల్లా కార్యదర్శి, రైతుకూలి సంఘం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

**గోవిందరావుపేట :** మండల కేంద్రంలోని పసర గ్రామంలో గ్రామ పంచాయతీ వార్డ్ నెంబర్లు మహిళలకు ఈ రోజు అంతార్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు తాటికొండ శ్రీనివాస చారి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ వార్డ్ నెంబర్లను సూడి శ్రీనివాస్ రెడ్డి లకావత్ నరసింహనాయక్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్ నెంబర్ ఏకుల లక్ష్మి 14 వ వార్డ్ నెంబర్ బి సరిత మాజీ ఎంపిటిసి వెలిశాల స్వరూప పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ జ్యోతి లకావత్ మమత వి దేవేంద్ర పృథ్వీ రాజ్ ఉట్ల మేడారం ట్రస్ట్ బోర్డ్ మాజీ డైరెక్టర్ లకవత్ చందులాల్ ధనుంజయ్ ఎస్ పాండురంగ వర్ధన్ చందర్ రాజు శ్యామల సమ్మిరెడ్డి సుడి సతీష్ రెడ్డి చెరుకు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

**గోవిందరావుపేట :** గోవిందరావుపేట గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో అంతార్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు గ్రామ సర్పంచ్ లావుడ్య జోగా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలను సత్కరించి వారి సేవలను ప్రశంసించారు ఈ సందర్భంగా సర్పంచ్ లావుడ్య జోగా మాట్లాడుతూ మహిళలు కుటుంబం సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు మహిళలకు గౌరవం ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు మహిళల సాధికారిత కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెండెం శ్రీకాంత్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళకు శాలువాలు పుష్పగుచ్చాలు అందజేసి సన్మానించారు.

## మక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్ :** జిల్లావ్యాప్తంగా మక్కజొన్న పంట కోతలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం వెంటనే మక్కజొన్న కొ నుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి రైతుల పంటను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అద్యక్షుడు రాపర్తి సోమయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో ప్రైవేట్ వ్యాపారులు రైతుల వద్ద మక్కజొన్నను తక్కువ ధరలకు కొనుగోలు చేస్తూ రైతులను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే ప్రతి మండలంలో మక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి రైతుల నుండి నేరుగా కనీస మద్దతు ధరకు కొనుగోలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దాసన్న, శ్రీనివాస్, ఖాదర్, నీలం రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని మైలారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి అమ్మమ్మ గుండాల లక్ష్మి అనారోగ్యంతో మరణించగా వారి పార్థీవ దేహానికి బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదరిశ పూస మధు, మం డల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు లేతాకుల రంగారెడ్డి, లేతాకుల సుధాకర్ రెడ్డి, లేతాకుల మహేందర్ రెడ్డి, గజవెల్లి ప్రసాద్, గబ్బేట కొమురయ్య, గాడపెల్లి రాములు, తాటికాయల కేతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనుల ప్రారంభోత్సవం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** మండలంలోని బండ నాగారం ప్రజలకు సౌకర్యవంతమైన రవాణా కోసం నిర్మించిన సిమెంట్ కాంక్రీట్ (సిసి) రోడ్డును గ్రామ సర్పంచ్ ఇజ్జగిరి రాములు ఆధ్వర్యంలో ప్రారంభించారు. గ్రామ ప్రజలకు చాలా కాలంగా ఉన్న రహదారి సమస్యను పరిష్కరించేందుకు రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగింది. దీంతో గ్రామ ప్రజలకు, రైతులకు, వాహనదారులకు సులభంగా రాకపోకలు సాగించే అవకాశం ఏర్పడింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ఇలాంటి పనులు మరింతగా చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు

**ప్రజాపక్షం/జనగామ టౌన్ :** కాంగ్రెస్ తెలంగాణ మైనార్టీ సెల్ వైస్ చైర్మన్ అడ్వకేట్ మహ్మద్ జమాల్ షరీఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని గిర్నిగడ్డాలో ఇఫ్తార్‌విందును ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ బాలమణి శ్రీనివాస్, కొమ్మూరి ప్రశాంత్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ కరుణాకర్ రెడ్డి, నాయకులు నాని, బుచ్చిరెడ్డి, ముజహిద్దీన్, కమాలుద్దీన్, అఫ్జల్, ఠాగూర్, నర్సింగ్, రజి, రఫి మతిన్, ఆరిఫ్, అంకుశావలి, జవీద్, నహీద్ జహీర్, తదిరులు పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరం

**ప్రజాపక్షం/బచ్చన్నపేట :** జనగామ జిల్లా కేంద్రానికి చెందిన వామికా డెంటల్ హస్పిటల్ నేతృత్వంలో డా. చింతకింది విభ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో దాదాపు 45 మందికి రోగులు హాజరుకాగా అవసరమైన రోగులకు మందులు, టూత్ పేస్ట్‌లను పంపిణీ చేశారు. ఈ కా ర్యక్రమంలో సర్పంచ్ బైరి రజిత, వార్డు స భ్యులు నవ్య, విజయలక్ష్మి, ఉమారాణి, చం ద్రమ్మ, లావణ్య, ప్రశాంత్, భవాని, మా ధవి, రాజు, భాస్కర్, మల్లేశం, అంజయ్య, శ్రీ ను, ఈవో అనిల్‌రాజ్, తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప గుడి నిర్మాణ పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/రాయపర్తి:** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని ఊకల్ గ్రామంలో కుర్మ కమ్యూనిటీ ఆహ్వానం మేరకు బీరప్ప గుడి నిర్మాణ పనుల భూమి పూజ కార్యక్రమంలో ఆదివారం ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుడి నిర్మాణ పనులను కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, అధికార ప్రతినిధి రాళ్లపెల్లి సంతోష్ గౌడ్, గజవెల్లి ప్రసాద్, చందు రామ్, మేకల మహేష్, శివకుమార్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నాచగిరిలో..ఆధ్యాత్మిక సంబురానికి శ్రీకారం

**ప్రజాపక్షం/గజ్వేల్ :** తెలంగాణ జిల్లాల్లో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ క్షేత్ర గిరి ప్రదక్షిణ పూర్వజన్మ సుకృతమని, లోక కళ్యాణార్థం నిర్వహిస్తున్న ఈ మహత్కార్యంలో పాల్గొన్న భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతి దక్కుతుందని శ్రీ గురు మదనానంద పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీ ఉద్బోధించారు. ఆదివారం నాచగిరి క్షేత్రంలో గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని చైర్మన్ రవీందర్ గుప్త ఆధ్వర్యంలో ప్రారంభించగా, ఆలయ అధికారి బెల్లంకొండ రంగాచారి, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయ మోహన్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ, ఆధ్యాత్మిక చింతన, ధార్మిక భావన తదితర గుర్తు చేస్తుండగా, ఈ సంస్కృతి వారసత్వాన్ని ప్రతి ఒక్కరూ స్వీకరించాలని కోరారు. పరమేశ్వరుడి కృప, భగవంతునిపై భక్తి, సేవాభావం, మనో నిగ్రహం, దాతృత్వం, ధర్మబద్ధమైన జీవనం తదితర మానవుడిని సన్మార్గంలో నడిపించనుండగా, పుణ్య క్షేత్రాలు, పురాతన ఆలయాలు, గోసంపద తదితర




రక్షించుకునే బాధ్యతను మర్చిపోవద్దని వివరించారు. ఈ కార్యక్రమాల్లో ట్రస్టు బోర్డు సభ్యులు ఉషశ్రీ రాజశేఖర శర్మ, చందా నాగరాజు గుప్త, జగ్గయ్యగారి శేఖర్ గుప్త, శ్రీనివాస్, రుద్ర శ్రీహరి, గాలి కిష్టయ్య, సురేందర్ రెడ్డి, కర్రె పద్మ వెంకటేష్, సర్పంచ్లు సారిక యాదగిరి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య స్వామీజీ నాచగిరి వార్షిక బ్రహ్మోత్సవాలకు జ్యోతి ప్రజ్వలనతో అంకురార్పణ చేశారు. ఈ ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ, మహా ప్రసాదం అందజేశారు.

## ఘనంగా మహిళా దినోత్సవం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా దినోత్సవం సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు దుబాసి సంజీవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహిళల కోసం హిందూకోడ్ బిల్లును తీసుకొచ్చి శ్రామిక మహిళలకు 8 గంటల పని విధానం కల్పించిన ఘనత అంబేద్కర్ అని గుర్తు చేశారు. అనంతరం గ్రామ సర్పంచ్ నాతి అంజమ్మ శాలువాతో ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. అనంతరం నగరం గ్రామ సర్పంచ్ సుశీలను ఘనంగా సన్మానించడం జరిగింది,.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మమత వార్డు సభ్యులు అమృత, గ్రామ వివో రేణుక, నాగరాణి, హేమలత, రజిని, జ్యోషనా, లావణ్య, సావిత్రి, సత్తవ్వ, లక్ష్మి, ఆశ వర్కర్ సంతోష, పరిశుద్ధ కార్మికులు ఎల్లవ్వ, జమున, ఉప సర్పంచ్ దేవరాజు, శ్రీకాంత్, రహీం, సంజీవ్, ఎల్లయ్య, ఎల్లారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జనసంద్రమైన నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణం

## బండి వెనుక బండి గట్టి ..
## తునికి నల్ల పోచమ్మ జాతర
## భారీగా తరలివచ్చిన భక్తులు
## హాజరైన ఎమ్మెల్యే సునీతా రెడ్డి

**ప్రజాపక్షం/కౌడిపల్లి :** డప్పుల దరువులు, శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, యువతుల నృత్యాలు, యువకుల కేరింతలు పెద్దల భజన కీర్తనలు కోడిపుంజులను బలిస్తాం కోరికలు తీర్చమ్మ, మేక పొట్టేలను ఇస్తాం మన్నించమ్మ అంటూ నల్ల పోచమ్మ అమ్మవారికి జై అంటూ తునికి అమ్మవారి నామస్మరణతో మార్మోగింది. జిల్లాలో రెండవ అతిపెద్ద జాతరగా పేరుగాంచిన తునికి నల్ల పోచమ్మ జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. జాతర ఉత్సవాల్లో భాగంగా ఆదివారం బండ్ల ఊరేగింపు నేత్ర పర్వంగా కొనసాగింది. ఉత్సవాలకు నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా రెడ్డి, నర్సాపూర్ ఇన్‌చార్జ్ ఆవుల రాజి రెడ్డి హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈవో రంగారావు పూజారులు శివప్ప రాజేష్ , విగ్నేష్ ఆలయ నిర్వాహకులు పూర్ణకుంభంతో అతిథులకు ఘనంగా స్వాగతం పలికారు . ఆలయ నిర్వాహకులు అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

**ఆకట్టుకున్న బండ్ల ప్రదర్శన..**

తునికి జాతర మహోత్సవంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచేది బండ్ల ఊరేగింపు కార్యక్రమం వివిధ గ్రామాల నుండి వచ్చిన ఎడ్లబండ్లను దూరాన్ని బట్టి ఆలయ కమిటీ సీరియల్ నిర్వహిస్తారు .భక్తులు బండ్ల ప్రదర్శనలో పోటీపడుతూ రంగుల రవికలు, అద్దాల చీరలు, కొబ్బరి మట్టలు, కాగితపు పువ్వులు, గంధపు పూల హారాలతో అందంగా ముస్తాబు చేసిన బండ్లను ఊరేగింపుగా తీసుకు వచ్చి ఆలయం చుట్టూ బ్యాండు, డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకలు,యువకుల నృత్యాలు చేస్తూ ప్రదక్షిణలు నిర్వహించారు. ఈ వేడుకలు తిలకించేందుకు వివిధ జిల్లాల నుండి భారీగా భక్తులు తరలివచ్చి వీటిని తిలకించిన ఆనంద పునీతులు అవుతారు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ జాతర ఉత్సవాలు పురస్కరించుకొని ఉదయం అమ్మవారి ఆలయంలో అమ్మవారికి అమృతాభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ పూజారులు శివప్ప, రాజేష్,విగ్నేశ్ లు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు తమ కోరికలు ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి ముడుపులు కట్టారు అలాగే గండ దీపం తీసి నైవేద్యం సమర్పించారు. అనంతరం ఆలయ పూజారులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.



ఆలయ ప్రాంగణంలో వెలిసిన వివిధ దుకాణాలలో మహిళలు చిన్నారులు యువకులు, యువతులు వస్తువులు కొనుగోలు చేస్తూ రంగులరాట్నాలు, పుష్పక విమానాలు ,వివిధ చదరంగపు ఆటలను ఆడి సెలవు తీరుతారు

**భక్తులకోసం సకల సౌకర్యాలు ఏర్పాటు : ఈవో**

మాజీ ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు సిబ్బంది భక్తులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేశారు. స్థానిక ఎస్సై రంజిత్ రెడ్డి నేతృత్వంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం మెడికల్ క్యాంపు, ఆలయ వద్ద ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధనలక్ష్మి శేఖర్, ఉప సర్పంచ్ మధుసూదన్ గౌడ్, మాజీ సర్పంచులు మాజీ ఆలయ కమిటీ చైర్మన్లు, గ్రామ పెద్దలు యువకులు, వివిధ గ్రామాల, భారీగా తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# హెచ్‌పివి టీకా రక్షణ కవచం

## జిల్లా కలెక్టర్ హైమావతి



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సిద్దిపేట జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో హెచ్‌పివి టికా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి ప్రారంభించారు. ఈసందర్భంగా కలెక్టర్ హైమావతి మాట్లాడుతూ హెచ్‌పివి టికా మీ బిడ్డ భవిష్యత్తుకు రక్షణ కవచం అన్నారు. ఈ వ్యాక్సివేషన్ జిల్లాలో ఉన్న 10,147 మంది 14 ఏండ్ల బాలికలందరు హెచ్‌పివి వ్యాక్సిన్ తీసుకునే విధంగా తల్లిదండ్రులకు అవగాహన కలిగించి ప్రతి ఒక్క బాలిక తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. దీంతో గర్భాశయ ముఖద్వారా కేన్సర్ నివారించవచ్చునన్నారు. ఈ టీకా ఒక్క డోస్ తీసుకుంటే సరిపోతుందని, ప్రజలు ఏలాంటి అపోహాలకు గురికావద్దని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యారోగ్యశాఖాధికారి డాక్టర్ ధనరాజ్, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్, ఎన్సీడి ప్రోగ్రాం ఆఫీసర్ వినోద్ బాబ్జి, దీప్తి ప్రియాంక. శ్రీకాంత్. జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ జ్యోతి, సదానందం, డాక్టర్ శ్రావణి, డాక్టర్ సురేష్, నాసర్‌పురా పిహెచ్‌సి ఆరోగ్య సిబ్బంది, ఎన్సీడి కోఆర్డినేటర్సు రాజేందర్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మడేలేశ్వర శీతలా దేవి కల్యాణం




**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేటమండల పరిధిలోని నస్కల్ గ్రామంలో రజక కులస్తుల ఆరాధ్య దైవమైనటువంటి శ్రీ మడేలేశ్వర ఆలయ 4వ వార్షికోత్సవంలో భాగంగా ఆదివారం శ్రీ మడేలేశ్వర శీతలా దేవి కల్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించామని పురోహితులు విశ్వేశ్వర శర్మ తెలిపారు. మండల, గ్రామ ప్రజలపై ఆ స్వామివారి అనుగ్రహం ఉండాలన్నారు. అనంతరం గ్రామస్తులు, భక్తులకు మెట్టు సిద్ధ రాములు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షుడు ఎల్లం, ఉప అధ్యక్షుడు వేణు, శ్రీనివాస్, యాదగిరి, పెద్ద శ్రీనివాస్, రాజు, బూరయ్య, భలేష్, కనకరాజు, స్వామి, రవి, కిషన్, పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు వైద్య సేవలు

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండలం పరిధిలోని రాంపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ప్రతి గడపగడపకు తిరిగి వారికి ఉన్నటువంటి ఆరోగ్య సమస్యలను మరియు ఇతర సమస్యలను అడిగి తెలుసుకుని తగిన సలహాలు సూచనలను అందించి వారికి మాత్రలు ఉచితంగా అందివ్వడం జరిగింది. అనంతరం డాక్టర్ మోహన్ నాయక్ ను గ్రామస్తులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం రాంపూర్‌లో మరో రెండు రోజులు జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రాజు , సర్పంచ్ ప్రవీణ్ ,మాజీ సర్పంచ్ లక్ష్మణ్, వార్డు మెంబర్ బాలరాజు, సయ్యద్, విజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా పోలీసు సిబ్బందికి సన్మానం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై మధుకర్‌రెడ్డి మహిళా పోలీసు సిబ్బందికి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సమాజంలో మహిళలు అన్ని రంగాలలో రానిస్తున్నారని, ప్రతీఒక్కరు మహిళలను గౌరవించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.

# ఘనంగా మహిళా.. దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/బెజ్జంకి :** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఆదివారం మండల పరిధిలోని దాచారం,గూడెం,వీరాపూర్ గ్రామల్లోని సర్పంచ్‌ల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్భంగా గ్రామంలోని ఆయా సిబ్బందిని శాలువాతో సన్మానించారు.అనంతరం మహిళలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మహిళలను గౌరవించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు బైర మానస రాజేందర్, గూడెల్లి శ్రీకాంత్, చిలుముల సతీష్,అంగన్వాడీ టీచర్లు,ఆశా కార్యకర్తలు, వివోలు సీఏలు, గ్రామ పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**పోలీస్టేషన్‌లో మహిళా దినోత్సవ వేడుకలు..**

మండల కేంద్రంలోని స్థానిక పోలీస్టేషన్‌లో ఎస్ఐ బి.సౌజన్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళా సిబ్బందిని,స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న తమ తల్లులను,భార్యలను శాలువాతో సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ నిరంతరం ప్రజల భధ్రత కోసం నిబద్దతతో విధులు నిర్వహించాలని అందుకు కుటుంబ సభ్యుల సహకారం ఎంతో కీలకం అని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌పివి టీకా ప్రారంభం

**ప్రజాపక్షం/పాలకుర్తి :** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్‌పివి టీకా కార్యక్రమాన్ని జిల్లా వైద్యాధికారి డా. మల్లిఖార్జున్ రావు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హ్యూమన్ పాపిలోమా వైరస్ టీకా మహిళల్లో ఎక్కువగా కనిపించే గర్భాశయ గ్రీవా కేన్సర్‌ను నివారించడంలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. నరేందర్, పరమేశ్వరి, శ్యాంకుమార్, ఉష, గాయత్రి, ఎంఈవో నర్సయ్య, సర్పంచ్ విజయ, ఉప సర్పంచ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# నగరం గ్రామంలో జల మహోత్సవ కార్యక్రమం

**ప్రజాపక్షం/నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని నగరం గ్రామంలో జల మహోత్సవ కార్యక్రమం సందర్భంగా ఆదివారం నగరం ఎస్ సి కాలనీ వాటర్ ట్యాంక్ వద్ద జల మహోత్సవ కార్యక్రమం ప్రారంభించబడింది. అనంతరం గ్రామస్తులు, స్కూల్ పిల్లలు మరియు అధికారులతో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నుండి ర్యాలీగా వచ్చి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జలమహోత్సంవ ర్యాలీగా చేరుకోవడం జరిగింది. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో జల మహోత్సవం సదస్సు గ్రామ సర్పంచ్ అంతంపల్లి సుశీల సురేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జల మహోత్సవ సమావేశంలో కార్యక్రమ అంశాలను ప్రజలకు తెలియజేస్తూ నగరం గ్రామంలో మిషన్ భగీరథ నీరు సమృద్ధి కలిగిన గ్రామంగా అధికారులచే ప్రకటించబడింది. మిషన్ భగీరథ నీటి వినియోగం ఉపయోగాలు అదేవిధంగా ఫిల్టర్ వాటర్ ఉపయోగాలు బోర్‌వెల్ వాటర్ ఉపయోగాలు మూడింటిని వివరంగా ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జిల్లా అధ్యక్షుడు సంజీవ్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచి శాలువాతో సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రాజిరెడ్డి, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సంపత్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పల్లవి, మిషన్ భగీరథ ఎఇ బిక్షపతి, గ్రిడ్ ఎఇ మణికంఠ మరియు ఇతర మండల ఎఇలు కిరణ్, ఉపసర్పంచ్ నాజం, ఎంపిఒ నర్సింహారెడ్డి, పంచాయతీ కార్యదర్శి మొహమ్మద్ ఆరీఫ్ హుస్సేన్, ఆయా గ్రామాల కార్యదర్శులు మమత , రాములు, చంద్రహాస్, నర్సింలు, వార్డు మెంబెర్స్, మిషన్ భగీరథ హెల్పర్స్, గ్రామస్థులు నరేష్, దేవేందర్, శంకర్ గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# వైభవంగా దుర్గమ్మ, పోచమ్మ జాతర ఉత్సవాలు

**ప్రజాపక్షం/టేక్మాల్ :** మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. స్థానిక ఆనవాయితీ ప్రకారం హోలీ పండుగ ముగిసిన ఐదవ రోజున ప్రారంభమయ్యే ప్రసిద్ధ దుర్గమ్మ, పోచమ్మ అమ్మవార్ల జాతర ఉత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా మొదలయ్యాయి. ఐదు రోజుల పాటు సాగే ఈ వేడుకల మొదటి రోజున భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. జాతర తొలిరోజైన ఆదివారం గ్రామ ముత్తైదువలు భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు బోనాలను సమర్పించారు. ఉదయం నుండే ఇళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మహిళలు, కొత్త కుండలలో బోనాలను వండి, వాటిని పూలతో అందంగా అలంకరించారు. అనంతరం డప్పు చప్పుళ్లు, పోతురాజుల విన్యాసాల మధ్య ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. శివసత్తుల పూనకాలు, భక్తుల కోలాహలంతో వీధులన్నీ మారుమోగిపోయాయి. ఆలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి, అమ్మవార్లకు నైవేద్యాన్ని సమర్పించి గ్రామస్తులంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.



**సర్వాంగ సుందరంగా ఆలయ ప్రాంగణం**

జాతర దృష్ట్యా ఆలయ కమిటీ వారు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రంగురంగుల విద్యుత్తు దీపాలతో ఆలయ ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. రాత్రి వేళలో విద్యుత్ కాంతులతో ఆలయం వెలిగిపోతోంది. భారీగా తరలివచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూ లైన్లు, తాగునీరు వంటి కనీస సౌకర్యాలను నిర్వాహకులు పర్యవేక్షిస్తున్నారు.

**నేడు ప్రధాన ఘట్టం: బండ్ల ఊరేగింపు**

ఉత్సవాల్లో రెండో రోజైన సోమవారం జాతరలో అత్యంత కీలకమైన "బండ్ల ఊరేగింపు" కార్యక్రమం జరగనుంది. రైతులు తమ ఎడ్ల బండ్లను రంగులతో, పూలతో అందంగా అలంకరించి ఆలయం చుట్టూ తిరుగుతూ ప్రదర్శన ఇస్తారు. ఈ వేడుకను తిలకించడానికి చుట్టుపక్కల గ్రామాల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది.